



# కరపత్రం


SINCE 2014

శుక్రవారం జూలై 25 2025 | సంపుటి :0 | సంచిక :280 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ



## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. పేజి 2లో

## సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి



» తెలంగాణ ప్రజలపై ఉద్యోగ సంఘాల సమరమా అని ప్రశ్నించారు.
» ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాలని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.
» ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.
» ఉద్యోగ సంఘాలు రాజకీయ పార్టీల కుట్రలో పావులుగా మారవద్దని హితవు పలికారు.

హైదరాబాద్: ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారు? అని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. "ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి.

మిగతా 2లో

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

- హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



2లో

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు


**కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి**
**రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడిగించాలి**
**కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్**



ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు.

2లో


## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది




హైదరాబాద్,మే5(ఆర్ఎన్ఎ): కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

2లో

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు



తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు- వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు

## మే 7న ఆర్టీసీ సమ్మె..

## హైదరాబాద్‌లో భారీ కవాతు




2లో

## యూరియా అధికంగా వాడి..

**పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల**




2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జూలై 25 2025

# సంపాదకీయం

## సుమతీ శతకంలో చేరని పద్యాలు



సుమతీశతకం యొక్క తాళపత్ర ప్రతులలో ఉన్న, ముద్రిత సంచికల్లో లేకపోయిన పద్యాలను భట్టు వెంకటరావు ఎంపిక చేసి భావవివరణతో అందించారు. ఈ పద్యాలు 1811లో కరుటూరి అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో లభించాయి, వాటిలో కొన్నింటి చివరి పాదాలు మాత్రమే నష్టపోయినవిగా ఉన్నాయి.
ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్ధంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990–91, 1930–31, 1870–71, 1810–11, 1750–51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%–% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి.ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య.కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సామున చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబుచ్చడం ఎలాంటిదంటే%– ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం.కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పునుచీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం.
కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%–% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం.
కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %–% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.
కం. యెడ్డెడు సతివలపెరుగని జడ్డలబడి తిరుగువాడు జాణుండగునా యద్దముదిద్దము దిరిగితె తెడ్డెరుగునె పాలతీపి తెలియర సుమతీ! (106) రాత సరిగా లేక చదవడానికి కష్టంగా ఉన్న పద్యాలు పది వరకూ ఈ తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అటువంటి పద్యాలలో ఇది ఒకటి. రాతలో మూడవ పాదంలో అక్షరాలు 'యద్దముడిగటము దిరిగితె' అని ఉన్నాయి. పద్యం భావానికి సరిపోయేట్లుగా మూడో పాదం సవరించి రాయబడింది. సరసత తెలియని వ్యక్తులతో చేసే స్నేహం వలన ఇంట్లోని భార్య పిల్లలకు కష్టమే కలుగుతుంది తప్పే ప్రయోజనం ఉండదని చెప్పడం ఇందులో భావం.
కం. చెపలత లాభము చెరుచును నెపమున పగవారి గూడి నేరము లెంచున్ అపవాదించును నమ్మిక కపటాత్మునితోడి పొందు కాదుర సుమతీ! (91) సుమతీశతకంలోని పద్యాల ముద్ర పూర్తిగా ఉన్న పద్యాలలో ఇది ఒకటి. మూడవ పాదంలో 'ఆపలాచించ్చును నంమ్మిక' అని రాతలో అక్షరాలను బట్టి 'నమ్మకం అతిగా వాదించేలా చేస్తుంది' అన్న భావం గ్రహించి, దానికి దగ్గరగా సరిచేయబడింది.
కం. పగవాడు తనకు జిక్కిన పగచంపుట మేలు చేసి పంపుట ధరలో పగవానికదియె చంపుట తగువానికి అదియె నీతి తథ్యము సుమతీ! (52) శత్రువు నిస్సహాయుడై చిక్కిన తరువాత కూడా అతడిని పగవానిగా చూడడం మానవత్వంతో కూడుకున్న పని కాదని, కరుణించి వదిలి వేయడమే సరైనది అని ఇందులో భావం.
కం. కుటిలాత్ముని నొనగూడకు పటువై సభలోన వెడల బల్కకు మతి దు ర్ఘటమగు కార్యము శాయకు నిటలాక్షుని మీద భక్తి నిల్పుము సుమతీ! (57) కుటిలస్వభావుడైన వ్యక్తితో స్నేహం చేయడం, సభలో అందరి ఎదుట అవసరాన్ని మించిన గొప్పదనపు మాటలను మాట్లాడడం, నలుగురికి హాని చేసే పనులను చేయడం వంటివి తగని పనులని, నిటలాక్షుడైన శివుడిని నిరతం ధ్యానించడం శ్రేయస్సును కలుగజేస్తుందని చెబుతుంది పై పద్యం.
కం. కనరానిది పరతత్త్వము వినరానిది గురువు నింద, వినికనియైనన్ అనరానిది పరుషత్వము మనరాదవివేకి తోడ మతమురు సుమతీ! (73) మనిషి చూపు దైవత్వానికి సంబంధించిన సంగతులను చూడలేదు. అలాగే సత్పురుషుడు గురువును చేసే నిందను వినలేడు. ఒకరిని గురించి చెడుగా విన్నప్పటికీ, చూసినప్పటికీ కూడా పరుషంగా మాట్లాడకూడదు. అలాగే, అవివేకితో స్నేహం ఎక్కువ కాలం కొనసాగించకూడదు అని భావం.కం. తెరవున యేనుగు పొడగని మొరయించుకు వెర్రిగండు మొరగిన భంగిన్ దొర నల్పుడెరుగ కాడిన సరిసేయగ వలదు వాని సహజము సుమతీ! (74) ఏనుగు దారిలో నడుస్తున్నప్పుడు అల్ప జంతువులు భయంతోనూ, ఆశ్చర్యంతోనూ అనవసరమైన ఆర్భాటం చేసి అభాసుపాలైనట్లుగా, అల్పుడైన వ్యక్తి విజ్ఞత కోల్పోయి మాటాడే మాటలను గురించి ఉత్తముడైన వ్యక్తి పట్టించుకోనవసరం లేదని, ఒకవేళ సరిచేసే ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నం వలన కూడా ప్రయోజనం ఉండదని భావం.

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

మొదటిపేజీ తరువాయి
ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు
కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు– ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్‌ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ–ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 –టె–క్స్–టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# మే 7న ఆర్టీసీ సమ్మె..

## హైదరాబాద్‌లో భారీ కవాతు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఈ నెల 7న సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ.. సమ్మె సన్నద్ధతలో భాగంగా భారీ ఎత్తున కార్మికులతో కవాతు నిర్వహిస్తోంది. ఆర్టీసీ కళాభవన్ నుంచి ప్రారంభమైన కవాతు.. బస్ భవన్ వరకు కొనసాగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు కూడా ఇచ్చామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. అయినప్పటికి యాజమాన్యం చర్చలకు ఆహ్వానించకపోవడంతో సమ్మె సన్నద్ధతలో భాగంగా కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల కవాతు దృష్ట్యా పోలీసులను భారీగా మోహరించారు.

## కవల శిశువుల మృతి.. ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన



ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆస్పత్రిలో గర్భవతికి సిజేరియన్ చేయగా.. కవల శిశువులు మృతి చెందారు. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు. వీడియో కాల్ ద్వారా నర్సులతో ఆపరేషన్ చేయించారని వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

మొదటిపేజీ తరువాయి
ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి–2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు– చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసి కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో స్పందించిన మంత్రి పొన్నం.. సమ్మె చేయొద్దని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్టీసి సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి
ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు– కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు.
నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

# యూరియా అధికంగా వాడి..

## పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధరూర్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలన్నారు. పురుగు మందులు, యూరియా వాడకం బాగా తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడి.. మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని పేర్కొన్నారు.
"ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయి" అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా.
ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం." అని రేవంత్‌రెడ్డి అన్నారు.సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

# విదేశీ గొప్ప అని మనకెందుకు నేర్పారు

## - విదేశీయుల పాలనలో అంటుకున్న జాడ్యం

మర్రి శంకరయ్య,
అకాడమిస్ట్ హైద్రాబాద్




మనం ఎన్నోసార్లు వినే ఉంటాం..
"కాళిదాసు భారతదేశ షేక్స్పియర్" అని..
"సముద్రగుప్తుడు భారతదేశ నెపోలియన్" అని
"మహర్షి వేదవ్యాసుడు భారతదేశ హెూమర్" అని...

"కాశ్మీర్ భారతదేశ స్విట్జర్లాండ్" అని
"ముంబై భారతదేశ మాంచెస్టర్" అని
"గోవా భారతదేశ రోమ్" అని కూడా మనం విన్నాం..
బుర్రలూపాం....

ఇది వినడానికి కొంచెం విడ్డూరంగా అనిపించట్లేదా?
అసలు దీని అర్థం ఏంటి?
ఇందులో నిజమెంత?

**- ఒక్కసారి ఆలోచిద్దాం**

కాళిదాసు షేక్స్పియర్‌కు దాదాపు వెయ్యి సంవత్సరాల ముందే జీవించిన మహానుభావుడు. సాహిత్యం గురించి కనీస అవగాహన ఉన్న ఏ విద్యార్థికైనా కాళిదాసు షేక్స్పియర్ కంటే ఎంతో గొప్పవాడని తెలుసు.
షేక్స్పియర్ కాళిదాస్ లాంటి గొప్ప రచయిత అంటే కరెక్ట్. మీ తాత నీ లాగే ఉండేవాడు.. అని అనగలమా?భాషా నైపుణ్యంలో గానీ, భావ వ్యక్తీకరణలో గానీ, కథా కల్పనలో గానీ షేక్స్పియర్ కాళిదాసు దరిదాపుల్లో కూడా లేదు.

**- నెపోలియన్ విషయంలో కూడా ఇదే పరిస్థితి**

నెపోలియన్ కేవలం ఐదు లక్షల చదరపు మైళ్ల ప్రాంతాన్ని మాత్రమే తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు.
కానీ సముద్రగుప్తుడు కనీసం దానికంటే రెండింతల విస్తీర్ణాన్ని జయించాడు.

**- అంతేకాదు, నెపోలియన్ కళ్ళముందే అతని సామ్రాజ్యం మొత్తం చేజారిపోయి, చివరకు ఖైదులో మరణించాడు. కానీ సముద్రగుప్తుడు మాత్రం జీవితాంతం విజేతగానే కొనసాగాడు**

అలాంటప్పుడు సముద్రగుప్తుడిని భారతదేశ నెపోలియన్ అనడంలో అర్థం ఉందా? లేదు కదా!

**- యూరోపియన్ ఆధిపత్యం..మన ఆలోచనల్లోకి ఎలా చొచ్చుకుపోయింది !!**

నిజానికి, యూరోపియన్లు ప్రపంచంపైకి దండయాత్రకు బయలుదేరినప్పుడు, వారి లక్ష్యం సామ్రాజ్యాలను విస్తరించడం మాత్రమే కాదు.ప్రపంచంలో యూరోపియన్ ఆధిపత్యాన్ని ప్రచారం చేసి, వారి గొప్పదనాన్ని స్థాపించడమే వారి ప్రధాన ఉద్దేశ్యం.దీని కోసం వారు చాలా కాలం పాటు ప్రణాళికాబద్ధంగా పనిచేశారు. ప్రపంచంలోని తార్కిక సంప్రదాయాలను కూడా మూఢనమ్మకాలుగా చిత్రీకరించి, తమ అసభ్యకరమైన అలవాట్లను శాస్త్రీయంగా చెప్పుకుంటూ, ప్రచారం చేసుకుంటూ వచ్చారు.ఈ విధంగా, వారు తమ వలస దేశాల ప్రజల మనస్సుల్లో ఈ యూరోపియన్ ఆధిపత్యాన్ని ఒక స్థాయి వరకు స్థాపించడంలో విజయం సాధించారు.ఈ విషయం కేవలం యూరోపియన్ పండితులకే పరిమితం కాదు.

**- అరేబియా దేశాల క్రూరులు ఆ ఎడారి నుండి బయలుదేరినప్పుడు, వారు కత్తితో పాటు ఆధిక్య భావనను కూడా మోసుకొచ్చారు. మొత్తం ప్రపంచంపై తమ సంస్కృతిని రుద్దడమే వారి ముఖ్య లక్ష్యం**

ఆక్రమణదారులు ఎప్పుడూ ఇతర సమాజాల్లోని మానవ ఆవిష్కరణలను గౌరవించరు.ఇతర సంస్కృతులను గౌరవించరు.ఒక ఆక్రమణదారుడు తన వ్యక్తిగత ఎదుగుదల కోసం యుద్ధం చేసి, నిరంతరం విజయం సాధించినప్పటికీ, అతని అధికారం అతని జీవితకాలంతో పాటు ముగిసిపోతుంది.కానీ అతను తన ఆధిపత్య సంస్కృతి జెండాను పట్టుకొని ముందుకు సాగితే, అతను అలసిపోయినా ఇంకొక బలమైన దుర్మార్గపు చేయి ఆ జెండాను పట్టుకుంటుంది.ఈ విధంగా, విజయ ప్రయాణం శతాబ్దాల పాటు, వేల సంవత్సరాల పాటు కొనసాగుతుంది. అరబ్బులు ఇదే చేశారు, యూరోపియన్లు కూడా ఇదే చేశారు.

**- ఇప్పుడు, ఇదే త్రాసులో భారతీయ మేధస్సును తూచండి**

భారత బానిస మేధస్సు కు వ్యక్తిత్వం ఉండదు.మనదేశంలో "మేధావి" అనే ముద్ర పడగానే, వ్యక్తి తన నాగరికతను, తన సంప్రదాయాలను, తన పూర్వీకులను నిందించడం ప్రారంభిస్తాడు. అన్ని లోపాలు తన దేశంలోనే కనిపిస్తాయి.

**- ఈ న్యూనతా భావం**

Inferiority complex ఎంత ప్రబలంగా ఉందంటే, ఈ దేశంలో మేధావి అనిపించుకోవాలంటే, ముందుగా తమ సొంత విషయాలను తక్కువగా చూడటమే మొదటి షరతు!...ఆంగ్లంలో "యూరోసెంట్రిజం" అనే పదం ఉంది. యూరోప్‌ను శ్రేష్ఠమైనదిగా భావిస్తూ, ప్రతి వ్యక్తిని, వస్తువును లేదా ఆలోచనను యూరోపియన్ దృష్టితో చూడటం. యూరోపియన్ విలువలను మాత్రమే ప్రపంచానికి సరైనవిగా భావించడం, మిగిలిన ప్రపంచాన్ని తక్కువగా చూడటం.ఈ పదం ఒక వామపక్ష భావుకుడు చెప్పినప్పటికీ, భారతీయ మేధావులకు ఇది సరిగ్గా సరిపోతుంది.

**- భారతదేశం ఈ న్యూనతా భావం నుండి బయటపడాలి**

**నిజం చెప్పాలంటే....**
షేక్స్పియర్‌ను యూరోప్ కాళిదాసు అని పిలిస్తే, షేక్స్పియర్ గౌరవం పెరుగుతుంది. అవునా??

# వంటింట్లో వర్షాకాలం జాగ్రత్తలు

గజెల్లి రాజేంద్ర ప్రసాద్, సోషల్ అనలిస్ట్ కోరుట్ల

వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణ మార్పుల కారణంగా చాలామందికి జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు వేధిస్తుంటాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి తరచుగా అల్లోపతి మందులు వాడకుండా, మీ వంటింట్లోని కొన్ని సుగంధ ద్రవ్యాలతోనే అద్భుతమైన ఇంటి చిట్కాలను ప్రయత్నించవచ్చు. దీనికోసం మీరు బయటి నుంచి ఏమీ కొనాల్సిన అవసరం లేదు. వేడి పాలు, పిప్పలి, పసుపు వంటివి మీకు తక్షణ ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఇప్పుడు చూద్దాం.

**- వేడి పాలతో పిప్పలి, పసుపు**

మసాలా దినుసుల్లో సాధారణంగా ఉపయోగించే పిప్పలి (దీనిని 'లాంగ్ పెప్పర్' అని అంటారు) - 2 నుంచి 3 గింజలను ఒక గ్లాసు వేడి పాలలో వేసి బాగా మరిగించాలి. దీనికి చిటికెడు పసుపు కలుపుకోవచ్చు. పిప్పలి పసుపు రెండింటిలోనూ యాంటీవైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, జలుబు, దగ్గు నుంచి త్వరగా ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పానీయం మీ గొంతుకు వెచ్చదనాన్నిచ్చి, ఉపశమనాన్నిస్తుంది.

**- పిప్పలి**

ఒక శక్తివంతమైన ఔషధ మూలిక.పూర్వం మన అమ్మమ్మలు,నానమ్మలు ప్రతి సీజన్లో వచ్చే రుగ్మతలకు వంటింటి చిట్కాలు వాడేవారు.అందులో ఈ పిప్పలి ఒకటి.పిప్పలి కేవలం ఒక మసాలా దినుసు మాత్రమే కాదని, ఇది ఒక ప్రభావవంతమైన ఔషధ మూలిక. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి.ఇవి ఫ్లూ, జలుబు, దగ్గు, ఆస్తమా మరియు అనేక పొట్ట సంబంధిత వ్యాధులకు ఉపయోగపడతాయి. ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదంలో పిప్పలిని ఒక ముఖ్యమైన ఔషధంగా ఉపయోగిస్తున్నారు. దీనిని శ్వాసకోశ సమస్యలకు, జీర్ణ సమస్యలకు, రోగనిరోధక శక్తిని పెంచడానికి వాడుతున్నారు.

**- పిప్పలి వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

పిప్పలిని పొడి రూపంలో, నూనెతో కలిపి లేదా కషాయంగా ఉపయోగించవచ్చు.
సరైన మోతాదులో క్రమం తప్పకుండా తీసుకుంటే, ఇది జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది.
అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.పిప్పలిలో ప్రోటీన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, అమైనో ఆమ్లాలు వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి బలాన్నిస్తాయి. అయితే, ఏదైనా ఔషధ మూలికను




ఉపయోగించే ముందు అందుబాటులో ఉన్న ఆయుర్వేద వైద్యుడిని సంప్రదిస్తే మంచిది.ప్రత్యేకించి మీకు ఏదైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే, తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి.

**- బరువు తగ్గడానికి**

అధిక బరువుతో బాధపడేవారు బరువు తగ్గడానికి పిప్పలిని ఉపయోగించవచ్చు.పిప్పలి, కఫం, కొవ్వు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.దీనికోసం, అర టీస్పూన్ పిప్పలి పొడిని ఒక టీస్పూన్ తేనెతో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఇది జీవక్రియను మెరుగుపరచి, శరీరం నుంచి అదనపు కొవ్వును తగ్గించడంలో తోడ్పడుతుంది.

# ఆర్టీఏ అధికారుల పేరుతో బెదిరింపులు

## - కాంగ్రెస్ పేరు నాశనం చేస్తున్న యువకులు




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి ఆర్టీఏ అధికారులమంటూ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మరో ఇద్దరు యువకులపై బెదిరింపులకు పాల్పడిన సంఘటన బుధవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేసరి భాను తో పాటు అతని సోదరుడు వేణు, రాజు పై బాధితులు శామీర్ పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రైలు కిందపడి బీటెక్ విద్యార్థి మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట రైల్వే బ్రిడ్జి సమీపంలో రైలు కింద పడి ఓ ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాదాద్రి జిల్లా, మోత్కూరు మండలం మానాయిగూడెం గ్రామానికి చెందిన రాజేందర్ యంనంపేటలో ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటూ శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.గురువారం కాలేజీకి వెళ్లిన రాజేందర్ ట్రాక్‌పై శవమై కనిపించాడు. ఘటనపై రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.







**కరపత్రం ప్రతినిది దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలి. కలెక్టర్.మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా మెదక్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల సమర్ధవంతంగా నిర్వహణ కలెక్టర్.జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల పదవ తరగతి సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ జిల్లాలో ఉన్న అన్ని ఎరువుల పురుగుమందుల షాపుల నిరంతర తనిఖీకి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం వెల్దుర్తి మండలం కేంద్రంలోని కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకుని అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తుందని విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాతలుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు.వెల్దుర్తి మండలంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోడౌను కలెక్టర్ పరిశీలించారు . మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చేయడం జరుగుతుందని జిల్లాలో ఎక్కడా కూడా ఎరువులు కొరతలేదని, ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ రైల్వేస్టేషన్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ రైల్వేస్టేషన్లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ రైల్వేస్టేషన్లోని ప్లాట్ఫాం నంబరు 4లో బుధవారం గుర్తుతెలియని 50 ఏళ్ల వ్యక్తి అనారోగ్యంతో చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీలో భద్రపరిచారు.

## కేజీబీవీ దోమ లో అడ్మిషన్ లకు దరఖాస్తులు ప్రారంభం.

**దోమ కరపత్రం ప్రతినిది మే 5**
దోమ మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లో 2025-26 విద్యాసంవత్సరం లో నూతనం గా 6వ తరగతి లో 40 సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో CEC గ్రూపులో 40 సీట్లు, MPHW లో 40 సీట్లు, ఖాళీలు భర్తీ చేయుటకు మండలం లోని ఆసక్తి గల బడుగు, బలహీన వర్గాల బాలికలు, తల్లిదండ్రులు లేని బాలికలు దరఖాస్తు చేసుకోగలరు.దీనికి విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, 2ఫొటోస్, 10వ తరగతి మెమో జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్, మొదలగు సర్టిఫికెట్లతో పాఠశాలలో సందర్శించ గలరని SO చైతన్య, MEO వెంకట్ తెలియజేయడం జరిగింది.

# మన ఘన చరిత్రలో ఒక కలికి తురాయి.

**- ఆమె మరో ఝాన్సీ రాణి**

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్.**
**ఇది మన యువతకు ప్రేరణనిచ్చే వార్త. కానీ మనలో ఎవరికీ ఆమె గురించి సరిగ్గా తెలియదు.**

**- ఇప్పుడు తెలుసుకుందాం**

మద్రాసు, 1930..ఒక అమ్మాయి. ఆమెకి 15 ఏళ్లకే పెళ్లి అయ్యింది.18వ ఏట తల్లి అయింది.మరియు, బిడ్డ పుట్టిన నాలుగు నెలలకే ఆమె భర్త మరణించారు.ఆమెలో శబ్దం నశించింది..నిశ్శబ్దం ఆవహించిందిసమాధానం లేదు...కేవలం నిశ్శబ్దం.కళ్ళముందున్న బిడ్డతో ఆమె జీవితం నిలిచిపోయినట్టే అనిపించింది.

**- కాని అక్కడే ఆమె కథ ముగియలేదు. అక్కడినుంచే మొదలైంది**

ఆమె పేరు అయ్యలసోమాయజుల లలిత.మొగలాయిల,ఆంగ్లేయుల పాలనలలో భారతీయ సమాజ జీవన వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది.నిస్సహాయ స్త్రీ గా మారిన ఆమె జీవితం కూడా అలాగే అయ్యింది.
ఆమె తండ్రి శ్రీ పప్పు సుబ్బారావు.ఇలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్.తండ్రి ఆమె కళ్ళలోని వెతుకులాటను గమనించాడు.ఆమె కళ్ళలోని మెరుపును గమనించాడు.ఆ తండ్రి తన కూతురును ఓదార్చడమే కాదు..మె భవిష్యత్తును తిరిగి ఆవిష్కరించారు.తన కూతురు లలితను"కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, గిండీ" కి తీసుకెళ్లారు.అది మగవాళ్ల సామ్రాజ్యం..అప్పటికి మగాడు మాత్రమే అడుగుపెట్టగల స్థలం.అలా అనుకున్నారంతా.

**- కానీ ఆమె ఆ మగ కోటలో అడుగుపెట్టింది**
**- 1943 సం.లోఆమె ఇలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిగ్రీతో బయటికి వచ్చింది**

ఆమె ఇప్పుడు,భారతదేశపు మొట్టమొదటి మహిళా ఇంజనీర్.ఎటువంటి కోటాలు లేవు. ఎటువంటి ఉద్యమాలు లేవు. ఏ సంఘాలూ లేవు..ఆమెకున్నది కేవలం కేవలం ధైర్యమే.ఇతరులు గుసగుసలాడినప్పుడు, ఎహే ఆడది అని చులకనగా చూసినప్పుడు..ఆమె భాక్రా నంగల్ ప్రాజెక్ట్ కోసం ట్రాన్స్‌మిషన్ లైన్లను డిజైన్ చేసింది.దేశాలు తమ మధ్యన అడ్డు గోడలు కడుతున్నప్పుడు,ఆమె ప్రజలకు వెలుగు అందిస్తూ భవిష్యత్తును నిర్మించింది.ఆమె AEI (అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్), కోల్కతాలో చేరింది.ముప్పై ఏళ్లపాటు ఆ సంస్థలో పని చేసింది.సిస్టమ్స్ రూపొందించింది.లోపాలను సరిచేసింది.

**- ఇంగ్లీషు యంత్రాలను భారతీయ కలలతో కలిపింది**

విధవలైనవారు ప్రయాణించకూడదు అన్న దురాచారాల వల్ల,సైట్ విజిట్లు ఆమెకు లభించలేదు.కానీ ఆమె ప్రతిభ ప్రయాణించింది.అప్రతిహతంగా దూసుకుపోయింది.ఆమె టేబుల్ మీదే విద్యుత్ లైన్లను తీర్చిదిద్దింది.
ఆమె గొంతెత్తి మాట్లాడలేదు.వాదించలేదు.




**- ప్రతి రోజు తన పనితో చరిత్రను మలిచింది**

1964, న్యూయార్క్ లో,మహిళా ఇంజనీర్లు మరియు శాస్త్రవేత్తల మొదటి అంతర్జాతీయ సమావేశం జరిగింది.ఆమె అక్కడ ఉంది. ఒక చీరలో ఆమె ప్రపంచ వేదికలో దర్శనమిచ్చింది.భారతీయతకు ప్రతిరూపంగా వెలిగింది.1966 నాటికి,ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్స్, లండన్ లో సభ్యురాలిగా ఎంపికైంది.ఇది ఒక అభాగ్యురాలి వృధ కాదు.ఇది కేవలం భారతీయ గాథ కాదు.ఒక భారతీయ మహిళా ప్రపంచానికి చెప్పిన సందేశం. చెబుతున్న సందేశం.కానీ మీరు మన పాఠ్యపుస్తకాలను అడగండి,ఇంజనీరింగ్ కాలేజీలను అడగండి,డ్యామ్‌లను, గ్రిడ్‌లను అడగండి..వారు ఏవేవో వారి గొప్పలు చెబుతారు.వారు వోల్టేజ్ ల గురించి చెబుతారు.ఆమె పేరు మాత్రం చెప్పరు...ఎందుకంటే ఆమె భారతీయ స్త్రీ శక్తికి ప్రతీక..ఆ లలితాంబ ఒక సంపూర్ణ భారత స్వాభిమాన పతాక..కాబట్టి మిమ్మల్ని ఎవరైనా..ఇంజనీరింగ్ రంగం మొదటినుంచీ పురుషులదేనా? అని అడిగితే..
వెచ్చగా చిరునవ్వుతో చెప్పండి..
లలిత హాసంతో చెప్పండి..






**- ప్యానెల్లు, పాలసీలు రాకముందే, మా లలితాదేవి ప్రవాహాన్ని చీల్చింది ృ అని ఆమె తిరుగుబాటు చేయలేదు..**
పోరాటం అంటే ఏమిటో నిర్వచించింది.ఆమెది పోరాటం మాత్రమే అంటే సరిపోదు..ఆమెది పరిపూర్ణత.జీవన పోరాటానికి మించిన సంపూర్ణత..ఆరేడేళ్ల వయస్సున్న తన కూతురు శ్యామల పోషణ చూసుకుంటూ, తన బాధలు దిగమింగి బాధ్యతతో తన కూతురుకు దేశానికి ఎనలేని సేవలందించింది.తన కుమారుడు దామోదర్ ను నడుముకు కట్టుకుని దేశం కొరకు ప్రజల కొరకు పోరాటం చేసిన ఝాన్సీ లక్ష్మీ భాయి లాంటి సాహస జీవితం లలిత గారిది.సామాన్య శకం 27 ఆగస్టు 1919 న జన్మించిన లలిత గారు, 12 అక్టోబర్ 1979 న తనువు చాలించారు.కీర్తి శేషురాలు అయ్యలసోమాయజుల లలిత కు శత సహస్ర నివాళులు.

## దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన యంగ్ లీడర్ కేటీఆర్

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 24:**
దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన యంగ్ లీడర్ కేటీఆర్... వారి జన్మదినం అందరికి పండగ రోజని వారి అడుగుజాడల్లో వారు చూపిన బాటలో ముందుకు సాగుతున్నమని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా సఫాయి కార్మికులకు చేయుత అందించారు. గాంధీ ఫౌండేషన్ ద్వారా కిడ్నీ వ్యాధి బాధితులకు అర్థిక సహాయం అందించారు. జయ దుర్గ దేవి ఆలయంలో పూజ కార్యక్రమం మొక్కలు నాటారు. మెడికల్ కళాశాలలో పండ్లు పంపిణితో పాటు విజయమ్మ ఫౌండేషన్ ఈశ్వర కృప ఆశ్రమంలో అన్న దానం చేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట రామగుండం నియోజకవర్గంలో పదుల సంఖ్యలో పేదలకు ఇండ్లను నిర్మించి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కౌశిక హరి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, జనగామ కవిత సరోజినీ, పాముకుంట్ల భాస్కర్, గోపు ఐలయ్య యాదవ్, మెతుకు దేవరాజు, మారుతి, దొమ్మేటి వాసు, నీరటి శ్రీనివాస్, గుర్రం పద్మ, కనక లక్ష్మీ, ఆరే లక్ష్మి ,పర్లపల్లి రవి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, నూనె కొమురయ్య, రత్నాకర్, శ్రావణ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై క్రాంతి కుమార్

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జూలై 24**
**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతికుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య మండల కేంద్రంలో భారీవర్షాలుకురుస్తున్నాయి.ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు .వర్షం కారణంగా పాత బడిన గోడలు ఇంటి వద్ద ఉండకుండా పునరావాస కేంద్రాల్లో ఉండాలిసుందిళ్ళ రైతులకు ఎక్స్ గ్రేషియా పైకము చెల్లింపు**
**- అర్జీ 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్**

అర్జీ 1 ఏరియా జిఎం కార్యాలయం నందు సుందిళ్ళ గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములకు సంబందించిన ఎక్స్ గ్రేషియా పైకమును చెక్కుల ద్వారా రైతులకు చెల్లించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఈడీసీ చైర్మెన్/ అర్జీ 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఈడీసీ కమిటి అధికారుల సమక్షంలో సుందిళ్ళ గ్రామ రైతులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి ఉపరితల గని (జిడికె సిఎం) పరిదిలోని సింగరేణి మైనింగ్ లీజు భూములలో సుందిళ్ళ గ్రామ రైతులు సింగరేణి భూమిని తాత్కాలికంగా కొంత కాలం జీవనోపాధి కొరకు ఉపయోగించుకున్నారు. ఇప్పుడు ఆ భూమిలో సింగరేణి ఉపరితల గని పనులు చేపడుతున్న సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోయ శ్రీహర్ష జిల్లా కలెక్టర్, పెద్దపల్లి, సింగరేణి సిఎండి, డైరెక్టర్ (పా) అదేశానుసారం, రెవెన్యు అధికారుల సహకారంతో సింగరేణి యాజమాన్యం ఎక్స్ గ్రేషియా రూ.6,50,000 ఎకరానికి చొప్పున 16.04 ఎకరాలకు గాను ఏడు చెక్కులను అందజేశారు. ఎక్స్ గ్రేషియా పైకము చెల్లింపు అపబడలేదని సింగరేణికి అందిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులకు ఎక్స్ గ్రేషియా చెల్లించు ప్రక్రియ కొనసాగబడుతుందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.డి.సి కమిటి అధికారులు ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డిజి.ఎం సర్వే జి.ఎల్. రాజు, డిజీ.ఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, లా ఆఫీసర్ అఫ్రిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.ఇంటి సమీపం లో ఎలాంటి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి నీరు నిల్వ ఉండడం ద్వారా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. పిల్లలు బయటకు రాకుండా చూసుకోవాలి అని తల్లి తండ్రులకు సూచన. వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద ఉండకుండా చూసుకోవాలి.రైతులు వర్షం పడుతున్నప్పుడు బావుల దగ్గర కరెంట్ పనులు చేయకూడదు,కరెంట్ కి సంబంధించిన ఐరన్ లాంటి వస్తువులను తాకవద్దు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు జాగ్రత్త గా వుండాలి వాగులు కుంటలలో అవగాహన లేని వ్యక్తులు చేపలు పట్టడానికి దయచేసి వెళ్ళకండి ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు



## జోగిపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కరపత్రం ప్రతినిధి అందోలు :**
బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి.జైపాల్ రెడ్డి జోగిపేట మెయిన్ రోడ్డు పబ్బతి హనుమాన్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా జోగిపేటలోని ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అందరికీ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు డి బి నాగభూషణం, మల్లికార్జున్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, పైతర సాయి కుమార్, వీరారెడ్డి, శంకరయ్య, ఖాజా పాషా, బిర్ల శంకర్, రొయ్యల సత్యం, సుధాకర్ గౌడ్, దాసరి దుర్గేశ్, పరి పూర్ణము, అల్లే గోపాల్, లక్ష్మణ్, జహంగీర్ ఖాన్, శంకర్ రావు, అరిగే రాకేష్, ఇమ్రాన్, సాయి కుమార్, సల్మా ఖాన్ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.







## మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ 49వజన్మదిన వేడుకలు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 24**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాలతో గాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ పి ఏ సి ఎస్ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ లు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భారత రాష్ట్ర సమితి పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తూన్నా.కేటీ రామారావు తండ్రి తగ్గ తనయుడిగా క్రియాశీలక పాత్ర పోషించిందు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా కేటీఆర్ అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ కీలకమైనట్టు వంటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అదేవిధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రీస్ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర యొక్క రూపు రేఖలు మార్చినటువంటి గొప్ప నాయకుడు.కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విశ్వ నగరంగా కావడానికి ఎంతో కృషి చేశారు. నేను ఈ మధ్యకాలంలోనే అమెరికా పర్యటన చేసి వచ్చిన అమెరికా కంటే కూడా మన హైదరాబాదే తక్కువ కాదు అమెరికాలో ఒక పట్టణం లో రెండు హై టవర్స్ ఉంటాయి. కానీ మనం ఈరోజు హైదరాబాదు అనేక పారిశ్రామిక రంగాలకు సెంటర్ పాయింట్గా ఈరోజు ఎంతో మందికి ఉపాధిని ఇచ్చేటువంటి కార్యక్రమాలు ఆయన 10 సంవత్సరాల కాలంలో ఎంతో చొరవ చూపెట్టి ప్రపంచంలో అనేక పెద్ద సంస్థ లైనట్టువంటి మైక్రోసాఫ్ట్ గాని, గూగుల్ గాని అదేవిధంగా ఎన్నెన్నో పెద్ద సంస్థలన్నీ కూడా హైదరాబాద్ తీసుకొచ్చి, అదేవిధంగా ఫార్మా రంగంలో కూడా ఎన్నో పెద్ద పరిశ్రమలు ఇక్కడ తీసుకురావడంతో కేటీఆర్ ఈరోజు ప్రసంశలు పొందుతున్నారు. ఈ రోజు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో తక్కల్లపల్లి రాజేశ్వరరావు .పింగిలి రమేష్.పొనగంటి సంపత్ . మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ .మాజీ కౌన్సిలర్లు గాజుల భాస్కర్. పాతకాల రమేష్. దయ్యాల శ్రీనివాస్. భోగం వెంకటేష్ . జుగురు సదానందం. బచ్చు శివ శంకర్. మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ ..బి ఆర్ ఎస్ నాయకులు మాచినపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్.మహాలక్ష్మి రవీందర్. ఆకుల నారాయణ మహమ్మద్ జానీ . ఎగితా కుమార్ . మహిళా నాయకురాలు శిరీష. బిఆర్ఎస్వీ కొమ్ము నరేష్. పొనగంటి సందీప్ .మంద రాజేష్. మొలుగురి మొగిలి.సీనియర్ వార్డు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



